తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
29 అక్టోబర్ 2025
పేజీలు : 8



## మొంథా తుఫాన్ నేపథ్యంలో

# రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలో 48 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులపై రెండు రోజులు పాటు టార్పలిన్ పట్టాలు కప్పే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నిర్వాహకులను ఆదేశించారు.మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, ఎన్డీసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అర్వపల్లి, వేల్పుచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావం జిల్లాలో ఉన్నందున రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పొలాలు కోయకుండా రైతులు సహకరించాలని అన్నారు.ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యపు రాశులపై నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలు ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్,%ఎ%ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏఓ గణేష్, ఏఈఓ సత్యం, ఏపిఎం రాంబాబు, సెంటర్ ఇంచార్జి విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ 2

# పేదలకు వరం

### రైతులు పండించే వరి ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు

# ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### అనాజిపురం గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్వోత్తమ్ రెడ్డి

**పెన్ పహాడ్, అక్టోబర్ 28 (జనంసాక్షి) :**
రైతులు పండించే వరి ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని అనాజీపురం, మహ్మదాపురం గ్రామాలలో మహిళా సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు,500 రూపాయల బోనస్ ను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



తూముల సురేష్ రావు, తహసిల్దార్ లాలూ నాయక్,ఎంపీడీవో జానయ్య,ఎపిఎం జానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దామోదర్ రెడ్డి,ఆర్తి కేశయ్య,కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు భూక్య శివ నాయక్, వివో ఏలు దాసరి ధనలక్ష్మి కొండేటి విజయ వివో లు అన్న మేరీ నీరజ సభ్యులు సుమతి ఇందిరమ్మ జ్యోతి కలమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ పడ లేక యువ రైతు ఆత్మహత్య

**పాలేరు అక్టోబర్ (28) జనంసాక్షి**
అప్పుల బాధ తో యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుమలాయ పాలెం మండలం



రఘునాథపాలెం గ్రామంలో చోటు చేసుకున్న ది తండ్రి మరణం. తో కుటుంబం బాధ్యత నెత్తిన వేసుకున్న లింగరాజు ఏటా వ్యవసాయం చేస్తున్న అప్పులే మిగులుతూ.ఉన్నాయి. ఈ సంవత్సరం కూడా అధిక వర్షాలు కురిసిన వి. పంటలు దిగుబడి లేక అప్పులు తీరే.మార్గం.లేక గడ్డి.మందు. తాగి ఆత్యహత్య మిగతా 2లో

# నాకు న్యాయం చేయండి సార్

### అధికారుల నిర్లక్ష్యానికి వృద్ధురాలు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

**హుజూర్ నగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
తన ఆస్తి కాపాడుకోవడానికి మున్సిపల్ అధికారు లకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకుంటే అధికారులు కాలయాపన చేస్తుండడంతో వృద్ధురాలు దొంతిరెడ్డి వెంకమ్మ హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బైఠాయించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తన ఇంటి నెంబర్ 4-50 తన భర్త కీ.శే. దొంతిరెడ్డి సీతారాం రెడ్డి తండ్రి నర్సిరెడ్డి పేరున నమోదై ఉందని, 2019లో సీతారాంరెడ్డి తన భార్య వెంకమ్మకు ఆ ఇంటిని వీలునామా దస్తావేజు ద్వారా రాశారని, 2022 అక్టోబర్ 26న తన భర్త మరణించగా, తన అనుమతి లేకుండానే చిన్నకోడలు దొంతిరెడ్డి లక్ష్మి పేరు మీద మున్సిపల్ అధికారులు ముడుపులు తీసుకుని ఆస్తి నమోదు చేశారని సీతారాం



రెడ్డి భార్య వెంకమ్మ ఆరోపించారు.తాను 2025 జూలై 28న సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ ) ద్వారా సంబంధిత సమాచారం కోరినా, నేటివరకు మున్సిపల్ అధికారులు సమాధానం ఇవ్వకపోవడంతో నిరసనకు దిగినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వెంకమ్మ డిమాండ్ చేశారు.



## రైతులతో సమన్వయంగా వ్యవహరిస్తూ


# మెరుగైన సేవలు అందించాలి..

**కల్లూరు అక్టోబర్ 28 (జనంసాక్షి):**
కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులతోధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సమన్వయంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. మంగళవారం కల్లూరుమున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం శివాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో, మల్లికా, శ్రీ రాజీవ్ చైతన్య ఏరియల్ లెవెల్ ఫెడరేషన్ ల నిర్వహణలో ఏర్పాటుచేసిన రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, కల్లూరి ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి అగ్రికల్చరల్ ఏవో మాధ బత్తుల రూప, తాసిల్దార్ పులి సాంబశివుడు, మెప్మాజిల్లా ప్రాజెక్టు అధికారిని సుజాత, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందద్రావు లతో కలిసి మిగతా 2లో

# ప్రజలు మెచ్చిన నేత పొంగిలేటి శ్రీనన్న

### పొంగిలేటి శీనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే





**చంద్రుగొండ అక్టోబర్ 28 (జనంసాక్షి):** ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల అభిమానం పొందిన నేడు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నేత రెవిన్యూ, గృహ,సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు జరగగా ఆ కార్యక్రమాల్లో పాల్గొంటూ చంద్రుగొండ మండలానికి ఎమ్మెల్యే విచ్చేసి సీతాయి గూడెంలో జరిగిన జన్మదిన వేడుకల సంబరాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రత్యేకంగా జన్మదిన వేడుకలు నిర్వహించటం ప్రత్యేకతను సంచరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు ఎమ్మెల్యే జారే అందజేశారు. అనంతరం సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చంద్రుగొండ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వడివిడిగా చేపడుతూ లబ్ధిదారులు ఇళ్లలో మిగతా 2లో

# రైతులతో సమన్వయంగా వ్యవహరిస్తూ మెరుగైన సేవలు అందించాలి..





కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ మెంథా తుఫాను కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరిస్తూ రైతులు కేంద్రానికి తరలించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు సకాలంలో కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వపరంగా కొనుగోలు చేసిన సన్నధాన్యానికి రావలసిన బోనస్ డబ్బులు త్వరలో రైతుల అకౌంట్లో జమ చేస్తామని, చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్లో కూడా సన్నధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని తెలిపారు.మన రైతన్నలందరికీ కూడా ఒకటే సూచన చేస్తున్న రాజకీయంగా లబ్ధి పొందాలని కొంతమంది నాయకులు గతంలో రైతులను రెచ్చగొట్టి ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఆందోళన చేశారని ఆరోపించారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సీజన్లో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా రైతులకు అండగా ముందస్తుగా ప్రణాళిక ప్రకారం మండలంలో 35 వరకు ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతుల ధాన్యాన్ని ఆర పెట్టేందుకు అధునాతన యంత్ర పరికరాలు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఏఎంసీ ద్వారాచైర్మన్ భాగం నీరజాదేవి ఆధ్వర్యంలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలుఅందించడంజరుగుతుందన్నారు గతంలో ఉన్న ఆర్డీవో, తాసిల్దార్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి గతంలో ధాన్యం కొనుగోలు విషయంలో లారీలు రాత్రిపూటైనా సరే రోడ్డు మీద నిలబడి వెళ్లే లారీలను ఆపి లారీలని ఏర్పాటుచేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లలకు తరలించడం జరిగిందన్నారు. మిల్లర్స్ ప్రాబ్లం ఈసారి కూడా ఏదైనా గన్నీ సంచులు విషయంలో కానీ ఈ ధాన్యం కొనుగోలు విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా కూడా ఎటువంటి ఆందోళన చెందకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని, అదేవిధంగా తమను నేరుగా సంప్రదించాలని కోరారు. కొనుగోళ్ల విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిష్కారం మార్గం దొరుకుతుందన్నారు. ఇంకొక మనవి ఏంటంటే మనం ఇప్పుడు తాత్కాలిక ప్రయోజనాల కోసం అధిక దిగుబడి కోసం పంటల సాగులో రసాయనాలు వినివిగా వాడుతున్నాం దీనివల్ల అనారోగ్యంలో పాలయ్యి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ పంట పొలంలో కొంత భాగము కేటాయించి ఆర్గానిక్ ఫార్మింగ్ కోసం గనుక ఉపయోగిస్తే రెట్టింపు లాభాలు వస్తాయి అన్నారు. ఇప్పుడు అందరు సహజంగా రసాయనాలు లేకుండా పండించే దానికోసమే ఎక్కువ ధర పెట్టి అయినా కొంటున్నారు . రసాయనిక ఎరువులతో పండించిన పంటలు వలన ప్రస్తుతం ప్రతి ఇంట్లో చూడండి దాదాపు కిడ్నీ పేషెంట్స్, డయాలసిస్ అవసరం ఎక్కువైంది ఇప్పుడు. అలాగే క్యాన్సర్స్ ఎక్కువ వస్తు ఉన్నాయి. ఎందుకు అంటే మనం అధిక దిగుబడి కోసం విచ్చలవిడిగా రసాయనాలు వాడుతున్నందుకు కనుక దయచేసి మీరు దాన్ని కూడా ఫ్యూచర్లో కొంచెం కొంచెం తగ్గించుకుంటూ వస్తే గనక మన ఫ్యూచర్ మన పిల్లలకి కూడా ఆరోగ్యం అంతా బాగుంటది అని ఆశిస్తున్న. రైతన్నలు ఒక్కసారి ఆలోచించాలన్నారురైతులు వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి ఆర్గానిక్ ఎరువుల వాడకం పై రైతులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్ పులి సాంబశివుడు, అగ్రికల్చరల్ ఏవో రూప, మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు,ఎంపీడీవో చంద్రశేఖర్ , స్థానిక ఎస్సై హరిత, సిడిపిఓ నిర్మల జ్యోతి,కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, తల్లపురెడ్డి అనిమిరెడ్డి,భాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం రామారావు, ఉబ్బన రాంబాబు, కీసర మోహన్ రెడ్డి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భూక్య శివకుమార్ నాయక్ ఎస్కే తురాబ్ అలీ, గుండ్ల రవీంద్ర, బొల్లం ఉపేంద్ర, బొల్లం శంకర్, కుంచాల వీరయ్య, బొల్లం శ్రీనివాసరావు,బాల నాగేశ్వరరావు , మాడిశెట్టి శ్రీనివాసరావు కాశ్మీర మహాదేవ క్షేత్రం కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, కిష్టం శెట్టి ఏడుకొండలు, బందెల రాధాకృష్ణ, రంగు లక్ష్మణరావు, బుర్రి వీరయ్య, పెద్ద బోయిన లక్ష్మీ నరసింహారావు, జంగం నరసింహారావు, తండు రాములు, పసుపులేటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు,వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతు సోదరులు పాల్గొన్నారు.

## తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం , అక్టోబర్ 28 (జనంసాక్షి):** కేసీఆర్ కు బావ, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు .





## బుగ్గబావిగూడెం అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

### అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో విద్యాబోధన

**వేములపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి):**
ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి సెక్టార్ బుగ్గబావిగూడెం అంగన్వాడికేంద్రంలోమంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని పాల్గొని తల్లులకు ప్రీస్కూల్ విద్యాబోధనపై అవగాహన కల్పించడం జరిగింది. 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలని అంన్వాడీ కేంద్రానికి పంపిం చాలని అంగన్వాడికేంద్రంలోచిన్నారులకుఆటపాట లు అభినయ గేయాలు, కథలు, ఎల్ కే జీ,యూకేజీ పాఠాలు నేర్పిస్తారని తమ పిల్లలని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకుపంపించాలని ఆమెకోరారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయురాలు రజిత, అంగన్వాడి టీచర్ రోజా, అంగన్వాడీ కేంద్రం తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నేత పొంగిలేటి శ్రీనన్న

బిల్లులు పడే విధంగా కృషి చేస్తూ ఆ శాఖకు వన్నెతెచ్చిన మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. ఈ ఆపద వచ్చిన తాను ముందు ఉంటానని తెలియజేస్తూ నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో అనుబంధాన్ని ఏర్పాటు చేసుకొని నేడు రాష్ట్రవ్యాప్తంగా అభిమానుల్ని పొంది జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్య నాయక్, నల్లమోతు వెంకటరమణ, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, గుగులోతు బాబు,సుంద్రు విజయ్, కిరణ్ రెడ్డి, సయ్యద్ రసూల్, సురేష్, మహేష్,సంక శంకర్, బుంగ శ్రీను, బోగిన బోయిన కోటేశ్వరావు,వసీం పాషా, ఇమ్రాన్, కృష్ణవేణి, రుక్మిణి, ధరావత్ రామారావు, నున్న శ్రీను, లక్ష్మణ్, పుల్లయ్య, లచ్చు, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ పడ లేక యువ రైతు ఆత్మహత్య

చేసుకున్నాడని గ్రామస్తులు చెప్పిన వివరాలు రఘునాథపాలెం. గ్రామంలో గౌనీ. వెంకన్న. అచ్చమ్మ కు ఇద్దరు కూతురు లు ఒక కుమారుడు లింగరాజు తండ్రి చిన్న పాడే చనిపోవటం తల్లి పిల్లలను పెంచి ఇద్దరు ఆడపిల్లల పెండ్లి చేసింది లింగరాజు పదవ తరగతి చదువుతూ బంధుచేసి తల్లికి సహాయంగా వున్నాడు తనకు. ఉన్న రెండు ఎకరాలు. కాక మరో రెండు ఎకరాలు కౌలుకు చేస్తూ అప్పులు తీరే. మార్గం లేదని. సోమవారం గడ్డి మందు. తాగాడని ఖమ్మం లోని ప్రవేటు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం. తెల్లవారు జామున మరణించటం అందరిని దుఃఖం గురిచేస్తున్న సంఘటన జరిగినది పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో రూ. 18లక్షల విలువ గల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని పది లక్షలకు పెంచారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 200లకు పైగా ఎల్ఓసిలను మంజూరు చేయించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎంపీ రఘువీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కోతి గోపాల్ రెడ్డి, చింతమల్ల రమేష్, తూముల సురేష్, ధరావత్ వీరన్న నాయక్, నాగుల వాసు,అబ్దుల్ రహీం, అనంతుల యాదగిరి,సిద్ధిక్, రావుల రాంబాబు, సాయి నేత, ఆలేటి మాణిక్యం, లక్ష్మీ మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ హాల్ శంకుస్థాపన

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
మండలంలోని పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్ నిర్మాణం కోసం మాజీ సర్పంచ్ మచ్చ పాపులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా సమాజ చైతన్యం కోసం పాటుపడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్క యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేష్, ఆరే పెద్ద సైదులు,ఆరే శ్రీకాంత్,మచ్చ కిరణ్,మచ్చ పెద్ద శ్రీను,వట్టేపు సుందరయ్య,రమేష్, నాగరాజు, శ్రీ మోహన్,రాంబాబు, ఉపేందర్, జీవన్,శ్రీను,రమణ, మరియమ్మ, పద్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయినా రికార్డులు సరెండర్ చెయ్యని కార్యదర్శి

**రికార్డులు అప్పగించకుండా బీరువాకు తాళాలు**

**ఇబ్బందుల్లో గ్రామస్తులు**

**అక్రమాలు బయట పడతాయని భయమా అంటూ ఆరోపణలు**










**మిర్యాలగూడ, అక్టోబర్ 28, (జనంసాక్షి)**
ఉద్యోగ భాద్యతలు నిర్వహించినంత కాలం అనేక ఆరోపణలు ఎదుర్కొన్న అధికారిణి, ఉన్నతధికారులు చర్యలు చేపట్టి బదిలీ పేరుతో జిల్లా కార్యాలయానికి ఆటాచ్ చేసినా తీరు మార్చుకోక కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారికి రికార్డులు అప్పగించకుండా అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహారిస్తుంది. దీనికి కొందరు అధికారుల అండదండలు ఉండటం తో పట్టించుకునే నాధుడు కరువయ్యారు. ప్రజలు మాత్రం అనేక ఇబ్బదులు పడుతున్న పరిస్థితి వుంది. మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామ కార్యదర్శి గా పనిచేసిన సోమిడి గాయత్రి వ్యవహారం మండలం లో చర్చనీయశంగా మారింది. పనిచేసినంతకాలం గ్రామస్తుల నుండి అనేక ఆరోపణలు వచ్చాయి. అసైన్డ్ భూములను పంచాయతీ రికార్డులకు ఎక్కించారని, వెంచర్ల వద్ద గ్రామ పంచాయితీకి దక్కాల్సిన భూమి వ్యవహారం లో అవక తవకలు జరిగాయని, ఒక వర్గానికి పనులు చేస్తూ అవినీతి కి పాల్పాడుతున్నారనే ఆరోపణలు గతం లో వెలుగు చూశాయి. పలుమార్లు ఈ వ్యవహారం పత్రికలకు ఎక్కిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 13వ తారీకున సదరు గాయత్రి ని డిపిఓ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ బదిలీ చేయడం జరిగింది. ఆమె స్థానంలో పంచాయతీ కార్యదర్శిగా కోడిరెక్క శైలజ ను అధికారులు నియమించారు. కానీ నాటినుండి గ్రామపంచాయతీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను శైలజకు అప్పగించకుండా గాయత్రి బీరువాలకు తాళాలు వేసుకుని వెళ్లిపోవడం గమనార్హం. దీంతో కొత్తగా బాధ్యతలు చేపట్టిన శైలజ కుర్చీకి పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివిధ ధ్రువీకరణ పత్రాల నిమిత్తం ప్రజలు వస్తూ ఉండటంతో వారికి సమాధానం చెప్పలేక నానా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని శైలజ వాపోయారు. ముఖ్యంగా కోర్టు జమానత్ కోసం ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో నిత్యం తనపై గ్రామస్తులు వాదోపవాదానికి దిగుతున్నారని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శైలజ తెలిపారు. బదిలీ అయిన తర్వాత కూడా పంచాయతీకి సంబంధించిన లావాదేవీల రికార్డులు అప్పగించకపోవడం, ఆన్లైన్ పోర్టల్ లాగిన్ లో కూడా ఇప్పటికీ గాయత్రి ఫోన్ నెంబర్ ఉందని గ్రామస్తులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేసిన తప్పులు, అక్రమాలు బయటపడకుండా సరిదిద్దుకునేందుకే ఇప్పటివరకు రికార్టులు అప్పగించడం లేదని గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. సదరు కార్యదర్శి గాయత్రికి మండల స్థాయి అధికారులు అండదండగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**మెమో ఇచ్చాం, ఉన్నతధికారులకు**

**పిర్యాదు చేశాం -ఎంపీఓ**

అవంతిపురం పంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై ఎంపిఓ ఎం. రమేష్ ను వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, సదరు గాయత్రికి ఇప్పటికే మెమో జారీ చేశామని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, వారి ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## విద్యార్థుల భవిష్యత్తు కాలరాస్తున్న ప్రభుత్వం

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్**

**మిర్యాలగూడ, అక్టోబర్ 28( జనం సాక్షి)**
బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా మి ర్యాలగూడ పట్టణ కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రాజకీయాలకే పరిమితమై విద్యార్థుల భవిష్యత్ తోటి చలగాటమాడుతోందన్నారు. విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్లని విడుదల చేసి విద్యార్థులని చదువుకో దూరం కాకుండా చూడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల గత రెండు సం. ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు వెంటనే చెల్లించాలడంతో పాటు ఇంజినీరింగ్ పి.జి డిగ్రీ ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే %దీజ, జుదీజ% , విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు రూ.1500 నుండి 3 వేలకు, పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను 1100 నుంచి 2 వేలకు పెంచాలన్నారు.
కాలేజి విద్యార్థులకు సంవత్సరం కు 20 వేల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలనీ బి.సిలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి గురుకుల పాటశాలలతో పాటు 50 డిగ్రీ కాలేజిలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా నాయకులు అనంత నాగరాజ్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గాధగోని మహేష్ గౌడ్ , సురేషు ,గణేష్ ,నాగేందర్ ,మహేందర్ పృథ్వీరాజ్ ,యాదవ్ ,సుంకరబోయిన మల్లేష్ యాదవ్ ,జక్కల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**మిర్యాలగూడ అక్టోబర్ 28( జనంసాక్షి)**
మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో అయ్యప్ప స్వామి భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం ఏడవ రోజు అయ్యప్ప స్వామి ఆలయంలో సుమారు 3000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాధవిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు మండల కాల అన్నప్రసాద వితరణ చేపడుతున్నామన్నారు. 7 వ రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి నైవేద్యాన్ని వార్డ్ ఇన్చార్జిలు. బల్గురు శ్రీనివాస్. గొట్టిముక్కల లక్ష్మణ్, 27వ వార్డు ఇంచార్జ్.సోమగాని శ్రీనివాస్, సిద్దు నాయక్. పూజలో పాల్గొని నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు. నాయుడు గురుస్వామి. నాగరాజు గురుస్వామి. అశ్వన్ మిత్ర. భాస్కర్ రావు. శేఖర్ .శ్యాంసుందర్ రెడ్డి. యశ్వంత్, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలతో యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**❍ టేకులపల్లి ఎస్సై రాజేందర్ ❍ పలు దుకాణాలలో ముమ్మర తనిఖీలు**

టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):
మత్తు, మాదకద్రవ్యా లాంటి చెడు వ్యసనాలకు యువత బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని టేకులపల్లి ఎస్సై రాజేందర్ అన్నారు. మంగళవారం రాత్రి ఆకస్మికంగా మండలంలో పలు కిరాణా దుకాణాలలో గుట్కాలను తనిఖీ చేశారు. రోడ్లపై దుకాణాలకు ఎదురుగా రోడ్లపై వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, గంజాయి, గుట్కా వంటి అలవాట్లను మానుకోవాలని, యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని పలు హెూల్ సేల్ కిరాణం, బడ్డీ దుకాణాలలో ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలలో నిషేధిత పొగాకు ఉత్పత్తులను,గంజాయిని అమ్మే అవకాశం ఉన్నందు వలన ముందస్తు జాగ్రత్తగా పాన్ షాపులను, పలు హెూల్సేల్ కిరాణా దుకాణాలను తనిఖీలు నిర్వహించారు.షాప్ లలో గుట్కా, తంబాకు,కైని ఉత్పత్తులను వినియోగించకూడదని హెచ్చరించారు. గంజాయి, గుట్కా,తంబాకు, పాన్ మసాలా అలాంటివన్నీ మనిషి జీవితాన్ని అంధకారంలోనికి నెట్టి వేస్తుందని అన్నారు. ఇది తెలుసుకుంటే మీ కుటుంబంతో హాయిగా ఉండొచ్చని అన్నారు. పలు నిర్మానుష ప్రదేశాలలో తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. గంజాయి, గుట్కా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు మార్గంలో దూసుకుపోతున్న తరుణంలో పోలీసులు అవగాహన కల్పించడం, యువత తప్పుడు దారులను ఎంచుకుంటున్న తరుణంలో పగడ్బందీగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ 2న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చౌటుప్పల్ అక్టోబర్ 28(జనం సాక్షి)**
మున్సిపల్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ నవంబర్ 2 ఆదివారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని సాన్ జాన్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. 50సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకురావాలన్నారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి,వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చౌట లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శిలు మోటే మహేందర్, పబ్బతి వెంకటేశం, ఆలే మురళి, ఆవుల రాజు, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ట సందీప్ గౌడ్, ఊదరి నరసింహ,, తీగుళ్ల ప్రవీణ్, శేఖర్ రెడ్డి, ఈశ్వర్, సాయి నేత, డాకోజీ సతీష్, అమీర్ పాష, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# హృదయ స్పందనలను వినిపించేదే కవిత్వం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
తన ఊరు,మట్టి తనను కవిగా తయారు చేసిందని తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత బైరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ సెమినార్ హాల్ లో బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ ఆధ్వర్యంలో జరిగిన మనం వికాస వేదిక అధ్యక్షులు, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్ పుట్టినరోజు వేడుకలలో సకల బంధాల జీవనమాధుర్యం గానగాత్రం కవిత్వం ద్వితీయ ముద్రణ పునర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.హృదయ స్పందనలు వినిపించేదే కవిత్వం అని, కవి యొక్క ఆర్తి సామాన్యులకు చేరేలా ఉండాలన్నారు. కవిత్వానికి నిలువెత్తు రూపం పెద్దిరెడ్డి గణేష్ అని అన్నారు.కవిత్వాన్ని ఇచ్చింది ఊరని,తన ఊరు,మట్టికి పురస్కారాన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు.12 సంవత్సరాల తర్వాత గాన గాత్రం పునర్ ఆవిష్కరణ అవసరం అనిపించిందని, దీనిలో తాజాగా ఉండే కవితలు నేటి సమాజాన్ని మేల్కొల్పడానికి చైతన్య పరచడానికి, ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. పండితులకు కవిప్రియులకు చేరువయ్యేది గానగాత్రమని తెలిపారు.కవి హృదయాన్ని ఆవిష్కరించగల వ్యక్తి, వివాదరహితుడు అందమైన కవిత్వం, సామాన్యుడి పక్షం పెద్దిరెడ్డి గణేష్ అని అన్నారు.మనం వికాస వేదిక అధ్యక్షులు, పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ నాన్న ఎందుకో వెనకబడ్డాడు రచయిత ప్రకాష్ నాయుడు రచించిన కవిత ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి ద్వారా ఆదరణ పొందటం గొప్ప శుభ పరిణామమని అన్నారు.తన పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు కవులు, కళాభిమానులు, మేధావులు హాజరు కావడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత ప్రకాష్ నాయుడు, ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా,పెరుమాళ్ల ఆనంద్, వేముల వెంకటేశ్వర్లు, గండూరి శంకర్, తోట శ్యామ్ ప్రసాద్, కక్కిరేణి చంద్రశేఖర్, అప్పం శ్రీనివాసరావు,బోనగిరి భాస్కర్, ఏపూరి శ్రవణ్ కుమార్,బొలిశెట్టి మధు, జీవి, చిట్టిపాక వీరయ్య, గేల్లి అంజలి ప్రసాద్, సుధా బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ ఊర చెరువుకు వరద నీరు

**చౌటుప్పల్ ఆక్టోబర్28(జనంసాక్షి) :**
ఊర చెరువులోకి మంగళవారం లక్కారం చెరువు నిండి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్, ముదిరాజ్ అధ్యక్షులు అనుమోని గోవింద్ రాజ్ తదితరులు కలిసి చెరువు వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పసుపు, కుంకుమలతో పాటు పూలు, కొబ్బరికాయలు సమర్పించి గంగమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. ఈ వరద నీరు ప్రజలందరికీ శుభాలను, సమృద్ధిని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోరుగోని లింగస్వామి, బాబా షరీఫ్, సందగల్ల విజయ సతీష్, బొడిగె అరుణ్ బాలకృష్ణ, కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా, ఎస్.కె. జానీ బాబు, పాక చిరంజీవి, వర్కాల రాము గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్, పస్తం గంగారం, తూర్పునూరు రవి గౌడ్, మలిగే మల్లేష్,తూర్పునూరు లింగస్వామి, సంధగల్ల కిరణ్ గౌడ్, మట్టపల్లి శ్రీశైలం,మునుకుంట్ల అంజయ్య, గోపి తదితర ప్రముఖులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 30న హుజూర్ నగర్ లో జరిగే సీపీఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అనేక ప్రజా సంఘాల నిర్మించి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన పార్టీ సీపీఐ అని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి త్యాగాలు చేసిన పార్టీ తమదన్నారు.వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ముగింపు సభ ఖమ్మంలో డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో నిర్వహించబోతున్నామని, ఇది చరిత్రలో నిలిచిపోయే విధంగా జరపనున్నట్లు తెలిపారు.అకాల వర్షాలు కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు.ఈ వర్షాలతో వరి పంట పడిపోవడంతో పాటు రైతులు నష్టపోయారని అన్నారు.నష్టపోయిన రైతులకు 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశానికి సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు,బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు,పట్టణ కమిటీ సభ్యులు దంతాల పద్మరేఖ, దేశగాని హేమలత, గాలి కృష్ణ, చిట్టిప్రోలు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

### అన్నదానం నిర్వహించిన అభిమానులు



**కారేపల్లి, ఆక్టోబర్28(జనంసాక్షి) :** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణిచేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానాన్ని ఇమ్మడి తిరుపతిరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్మషంలేని సేవా భావం గల మంత్రి పొంగులేటి ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ముఖ్యశాఖలను తనదైన శైలీలో నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అక్కున చేర్చుకునే మహెూన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, నాయకులు డాక్టర్ పర్సా పట్టాబిరామారావు, బానోత్ రాంమ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, మేదరి వీరప్రతాఫ్, పొలగాని శ్రీనివాస్, ఎండీ.యాకూబ్అలీ, ఆలోత్ ఈశ్వరినందరాజ్, పప్పుల నిర్మల, ఈసాల చాయాదేవి, సట్టు వీరభద్రం, వాంకుడోత్ గోపాల్, దేగల ఉపేందర్, చాగంటి వెంకటేశ్వర్లు, బానోత్ రూప్లా, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఐ ని కలిసిన ఆదివాసీ నాయకులు



**కారేపల్లి, ఆక్టోబర్ 28 (జనంసాక్షి) :**
సింగరేణి సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్.సాగర్ ను ఆదివాసీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కారేపల్లిలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ సాగర్‌ను కలిసిన నాయకులు ఆయనను సన్మానించారు. మండలంలో శాంతి భద్రతలు, ప్రజాసేవలు, పోలీసులు చేపట్టుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. మండలంలో ఎలాంటి సమస్య వచ్చినా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా సమన్వయంతో ముందుకు వెళ్తామని సీఐ నాయకులకు వివరించారు. సీఐని కలిసివారిలో ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, సీనియర్ నాయకులు కరపాటి సీతారాములు, పొలంపల్లి,కారేపల్లి మాజీ ఉప సర్పంచ్‌లు ముక్తి కోటేశ్వరరావు, పులసం భద్రం, నాయకులు సోది కోటేశ్వరరావు, పొడుగు హరీష తదితరులు పాల్గొన్నారు.

## దళారులని నమ్మి రైతులు మోసపోవద్దు

### రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

### ధాన్యం కోనుగోలు కేంద్రాలని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు



భువనగిరి, అక్టోబర్ 28(జనం సాక్షి)
రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు కోరారు. భువనగిరి మున్సిపల్ బొమ్మయిపల్లి లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలని భువనగిరి ఎం ఆర్ ఓ అంజి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ లింగం, కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు. గ్రేడ్- ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, గ్రేడ్-బీ రకానికి రూ.2319 మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధికారులకు సూచించినట్లు ఆమె తెలిపారు. రైతుల ధాన్యం వర్షానికి తడవకునడా భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు కావలసిన టార్పాలిన్ కవర్లు,ప్రతి కొనుగోలు కేంద్రాలకు సరఫర చేసామన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, చిన్నం శ్రీనివాస్,తాడరి నరసింహ,రంగ కృష్ణ , మాజీ కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్, నలగొండ ప్రభాకర్,గుమ్మిడెల్లి రమేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ కంపెనీలు పంట నష్టం అందించి రైతులను ఆదుకోవాలి

## సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి



వేములపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి): వానకాలం సీజన్ లో రైతులు పొలాలు నాటు వేసిన అనంతరం ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి కారణంగా సకాలంలో యూరియా సరఫరా చేయలేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, బ్యాంకర్లు వ్యవసాయ రుణా లు అందించే సందర్భంలో పంటలకు భీమా కోసం రైతుల నుండి డబ్బులుకేటాయించుకున్నారని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారంమండలకేంద్రంలోనిసిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వైపు రైతులకుసకాలనికియూరియా సరఫరా చేయక, నకిలీపురుగు మందులతోటి నానా తిప్పలు పడిన రైతులకు అకాల వర్షాల కారణంగా పూడ్చ లేని నష్టం వాటిల్లుతుందన్నారు. బ్యాంకర్లుపంటరుణం మంజూరు చేసేటప్పుడు ఇన్సూరెన్స్ కోసండబ్బు లు కేటాయించు కుంటున్నారని, ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడుమాత్రంఇన్సూరెన్స్ కంపెనీ లురైతుకునష్టపరి హారంఅందించి ఆదుకోవడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిని అన్నదాతలు హరి గోసలు పడుతున్నప్పటికీ బ్యాంకర్లు ఇన్సూరెన్స్ ఊసే ఎత్తడం లేదన్నారు. రైతులకు ప్రకృతి వైపరీత్యం కారణంగా పంటలు దెబ్బతిని తీవ్ర నష్టం వాటిలిన ప్పటికీ ఇన్సూరెన్స్ డబ్బులు కేటాయించుకున్న బ్యాంకర్లు నష్టపరిహారం అందించకుండా రైతాంగా నికి తీరని అన్యాయం చేస్తూ కోట్లాది రూపాయలు ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెడుతున్నారన్నారు. రైతులువ్యయాప్రాయాసాలను ఓర్చుకుని అష్ట కష్టాలు పడి పంటలు పండించి పండించిన పంటలను విక్రయించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోస్తే వర్షాల కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్వాహకులు ముందుకు రావడం లేదన్నారు. మేమేం తక్కువ కాదనిఇన్సూ రెన్స్ కంపెనీలు రైతుల దగ్గర డబ్బులు కట్టుకొని నష్టపరిహారం అందించకుండా ధోచుకుంటున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత పంటల ఇన్సూరెన్స్ కంపెనీలు రైతుల దగ్గర తీసుకున్న ఇన్సూరెన్స్ సొమ్ముని వాస్తవంగా ఎవరైతే రైతులు పంట నష్టపోయారో సర్వేనెంబర్ వారిగా విచారణ చేసి పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీలు కష్టపరిహారం అందించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చల్లబొట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డేగాని సైదులు గౌడ్ ,అనిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు పుట్ట రేణయ్య, దీకొండ భూపాల్, వెంకటేశ్వర్లు ,బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శంభు లింగానికి అన్నాభిషేకం



మేళ్లచెరువు (జనంసాక్షి) మేళ్లచెరువు మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా చెప్పుకునే శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భముగా స్వామివారికి అన్నాభిషేకం కమలం పూలతో అభిషేక పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ షాగం రెడ్డి శంబిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ ధనంజయ శర్మ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడొచ్చు



చౌటుప్పల్ అక్టోబరు 28(జనంసాక్షి) రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడొచ్చని చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సీఐ జి.మన్మథ కుమార్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కె. యాదగిరి, సిహెచ్. రమేష్, అజయ్ భార్గవ్, ఉపేందర్ రెడ్డి, కృష్ణ మాల్, నర్సిరెడ్డి, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, పోలీసు సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడిన మేకపిల్లలు



కోదాడ,( జనంసాక్షి): కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన రైతు పిట్టల పుల్లయ్య సోమవారం రాత్రి తన దొడ్డిలో మేకలను కట్టివేసి వెళ్లిపోగా రాత్రి సమయంలో కుక్కల మూకుమ్మడిగా దాడి చేయడంతో మేకపిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపారు. జీవాలపై ఆధారపడ్డ తనకు జీవనాధారం కోల్పోయానని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ 47 వ వార్డు ఇంచార్జీ యం ఎ అలీమ్



వేములపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి): వాతావరణంలో సంభవించిన మార్పుల కారణం గా గత కొన్ని రోజులుగా లేకుండా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణ , పరిసర ప్రాంత ప్రజలుఅప్రమత్తంగాఉండాలనిమిర్యాలగూడ మున్సిపాలిటీ 47 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ యం ఎ అలీమ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణ పరిసరప్రాంతప్రజలువర్షంపడుతున్నప్పుడు పాత ఇండ్లలో, పాత గోడల మధ్య ఉండవద్దని వర్షంపడేటప్పుడు విద్యుత్ మరమ్మతు పనులను చేయవద్దని సూచించారు. వర్షం కురిసేసమయంలో విద్యుత్ స్తంభాలతో పాటు తీగలను ముట్టుకోకుండా , చిన్నపిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా, తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటక వెళ్లవద్దని,వర్షంపడుతున్నప్పుడురోడ్లమీద,చెట్లకిందఉండకూడదన్నారు. వర్షంలో వాహనాలపైవేగంగావెళ్ళవద్దని,గోరువెచ్చటి నీళ్లు తాగుతూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి అంటురోగాల భారి నుండి తమను తామ రక్షించుకోవాలని ఆయన సూచించారు.

# డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలి

చౌటుప్పల్, అక్టోబరు 28:(జనం సాక్షి ) డివైఎఫ్ఐ 45వ ఆవిర్భావ దినోత్సవాలను నవంబర్ 2 నుండి 10వ తేదీ వరకు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ పిలుపునిచ్చారు. చౌటుప్పల్‌లో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1980 సంవత్సరంలో ఏర్పడిన డివైఎఫ్ఐ అప్పటి నుంచి 'అందరికీ విద్య, ఉపాధి' లక్ష్యాలతో అసమానతలు లేని సమాజం కోసం కృషి చేస్తోందన్నారు. నేటి ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేవలం మాయమాటలతో మోసం చేస్తున్నాయని ఆరోపించారు. భగత్ సింగ్, చేగువేరా వంటి విప్లవ వీరుల స్ఫూర్తితో యువతను మోసం చేసే ప్రభుత్వ ప్రకటనలను ఖండిస్తూ, యువత ఉపాధి అవకాశాల కోసం డివైఎఫ్ఐ నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కౌడె సురేష్, నాయకులు మునుకుంట్ల లెనిన్, పల్లె శివకుమార్, తొర్పునూరి మల్లేశం, గుండు ప్రసాద్, పల్లె అనిల్ కుమార్, దేశపాక రవి, అకిటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభం కాని కొప్పోల్ సీసీఐ కొనుగోలు కేంద్రం : ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు



గుర్రంపోడు అక్టోబర్ 28 (జనంసాక్షి) నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గంలో ఉన్న ఏకైక పత్తి కొనుగోలు కేంద్రం గుర్రంపోడ్ మండలం కొప్పోల్ లో ఉంది. ఇప్పటివరకు ఆ మిల్లుల్లో ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల రోజుల నుండి పత్తి తీసి ప్రారంభమైనప్పటికి కొనుగోళ్లు ప్రారంభించక పోవడంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. సీసీఐ మద్దత్తు ధర రూ. 8000లకు పైగా ఉన్నప్పటికీ ప్రయివేటు వ్యాపారస్తులు మాత్రం రూ. 6000మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు ఒక్కో క్వింటాకి రూ. 2000 నష్టపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం 9 సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికి నాగార్జున సాగర్ లో ఉన్న సీసీఐ కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి : వడ్డెగోని యాదగిరి గౌడ్ మాజీ వైస్ ఎంపిపి గుర్రంపోడ్**

ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు అందుబాటులో ఉన్న సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక్కో క్వింటాకు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించి రైతులు రూ. 2000 నష్టపోతున్నారు. స్థానిక శాసనసభ్యులు రైతులను దృష్టిలో పెట్టుకొని చొరవ తీసుకొని కొప్పోల్ సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ఆయన కోరుతున్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి

## బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్



**భువనగిరి, అక్టోబర్ 28(జనంసాక్షి)** స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే యాజమాన్యులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్. భువనగిరి మండల అధ్యక్షులు కంకల మహేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శ్రీ నవభారత డిగ్రీకళాశాలలోబి ఆర్ఎస్ వి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జక్కినగేష్. కంకల మహేష్ గార్లు మాట్లాడుతూ గడిచిన 22 నెలలుగా రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వడమే లేదని మండిపడ్డారు. ఎన్నో ఆశయాలతో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద మధ్య తరగతి విద్యార్థులకు సకాలంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వహిస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల వారి తల్లిదండ్రులతో పాటు సిబ్బంది జీతాలు ఇవ్వలేక అద్దె భవనాలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ. పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకేసారి విడుదల చేస్తామని చెప్పి ఆనాటి పీసీసీ అధ్యక్షుడు నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న ఇప్పటికి ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా కాంగ్రెస్ సర్కారు విద్యార్థి పట్ల మొండిగా వ్యవహరిస్తుంది. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రేపు జరిగే కలెక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడుఎండీ. మున్నా. ఉపాధ్యక్షుడు ఏర్పుల అరవింద్. బీబీనగర్ మండల అధ్యక్షులు పచిమట్ల వంశి గౌడ్, సంపత్ గౌడ్, సోలిపురం నాగార్జున రెడ్డి. మమత . కళ్యాణి సరిత, నాగలక్ష్మి, పవన్, నాగచైతన్య మహేష్, శ్రావణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## హుజూర్ నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు. డా. రవి



**నేరేడుచర్ల (జనంసాక్షి ):** విత్తన చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని,లైసెన్స్ లేకుండా విత్తనాలు ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హుజూర్నగర్ డివిజన్ - సహాయ వ్యవసాయం సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్ హెచ్చరించారు. మండలంలో జయలక్ష్మి ఫర్టిలైజర్ షాపును హుజూర్నగర్ డివిజన్ - సహాయ వ్యవసాయం సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ,విత్తనాల స్టాక్ రిజిస్టర్, వాటి యొక్క సోర్స్ సర్టిఫికేటు, ఫిజికల్ స్టాక్ నీ వెరిఫైచేశారు. రైతులందరూ కూడా తప్పకుండా సీడ్ లైసెన్సు కలిగిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలని కొనుగోలు చేయాలి,కొనుగోలు చేసేటప్పుడు ఏ కంపెనీ విత్తనాలని కొనుగోలు చేస్తున్నారో సరిచూసుకొని వాటి యొక్క పూర్తి వివరాలతో బిల్లుతో కొనుక్కోవాలి,మరియు బిల్లును తీసుకొని వెళ్ళాలి,విత్తనాలు తీసుకెళ్లిన రైతులు ముందుగా మండే కట్టుకొని చూసుకున్న తర్వాత మాత్రమే నారు పోసుకోవాలి , మొలక శాతంలో ఏమైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే సంబంధిత డీలరు లేదా అధికారులు ని సంప్రదించాలి, లూజుగా/విడిగా ఎవరి వద్ద కూడా విత్తనాలు కొనుగోలు చేయరాదు.రైతు వారిగా ఎవరైనా విత్తనాలు అమ్మదలుచుకుంటే ముందుగా సాగు పూర్తి వివరాలతో జిల్లా వ్యవసాయ అధికారి కి దరఖాస్తు పెట్టుకుంటే, సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి నుంచి అమ్ముకోవడానికి అనుమతి పత్రాన్ని తీసుకోవాలి.అలా తీసుకోకుండా విడిగా ఎవరైనా విత్తనాలు విక్రయించినట్లయితే అట్టి వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అన్నారు.

# నెమ్మికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన ఆర్డిఓ వేణు మాధవరావు



**ఆత్మకూర్ (ఎస్)(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఆదేశాల ప్రకారం మెంత తుఫాను ప్రభావం వలన నెమ్మికల్ గ్రామ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రమును మంగళవారం గౌరవ రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవ రావు మరియు మండల వ్యవసాయ అధికారి దివ్య తో యుక్తముగా సందర్శించి రైతులను తుఫాను ప్రభావం వలన అప్రమత్తముగా ఉండాలని ఆదేశించడం జరిగినది అలాగే కొనుగోలు కేంద్రం నిర్వాహకులను సరైన తార్పాలిన్ మరియు ఇతర సామాగ్రి కూడా కేంద్రమునందు లభ్యముగా ఉంచవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ అమీన్ సింగ్,కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. భువనగిరిలోని సుందరయ్య భవనంలోని ఆల్ హమాలి కార్మికుల వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ వడ్డెబోయిన యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించినాయని ప్రభుత్వాలకు ఆదాయం వచ్చే సివిల్ సప్లై హమాలీ గ్రామీణ అమలు బజార్ అమాలి గోదాం లిక్కర్ హమాలి కార్మికులుగా పనిచేస్తున్నారని ఎలాంటి చట్టాలు హక్కులు లేకుండా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రేట్లు పెంచకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని యాక్సిడెంట్లు జరిగిన యాజమాన్యాలు ప్రభుత్వాలు మారిన హమాలి కార్మికుల బతుకులు మారలేదని కార్మిక చట్టాలు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఒకపక్క యాజమాన్యాలు మరోపక్క ప్రభుత్వాలు హమాలి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నాయని వెంటనే ప్రభుత్వాలు హమాలి కార్మికులకు సంక్షేమ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అన్ని మార్కె మార్కెట్లలో ఐకెపి సెంటర్లలో బెల్లం, మంచినీళ్లు, టెంట్ల సౌకర్యం కల్పించాలని యూనిఫామ్స్ కార్మిక చట్టాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా నాయకులు యాదగిరి, జిల్లా నాయకులు అంజయ్య, శంకరయ్య, నరసింహ, రమేష్, అంజయ్య, బిక్షం,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను పరామర్శించిన మాజీఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మాడ్గులపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి):** మాజీమంత్రి, సిద్దిపేటఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం మృతి చెందడం జరిగింది. విషయంతెలుసుకున్నమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హైదరాబాదు కోకాపేట్ లోని మాజీ మంత్రి హరీష్ రావు స్వగృహానికి వెళ్లితన్నీరుసత్య నారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి పార్థివ దేహంపై పూలమాలవేసినివాళు అర్పించారు. తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరంమాజీమంత్రితన్నీరు హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య క్రమంలో ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి.సుధీర్ రెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త. ప్రభాకర్ రెడ్డి, ఆర్మూరు మాజీ శాసన సభ్యులు ఆశన్నగారి .జీవన్ రెడ్డి, తోపాటుబీఆర్ ఎస్ పార్టీ నాయకులు,తదిత రులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ వినియోగించుకోవాలి

## తాసిల్దార్ సైదులు,సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి



**నేరేడుచర్ల (జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని తహసిల్దార్ సైదులు, సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు,సన్న రకం వరి ధాన్యాన్ని ఆరబెట్టి విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2389 రూపాయలు,సాధారణ రకానికి 2369 రూపాయల మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అదనంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను ప్రకటించిందన్నారు. ధాన్యం విక్రయాలు జరిగిన వారం నుండి పది రోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాలో విక్రయ దనం పడుతుందన్నారు. మండలంలోని రైతులకు ధాన్యం చేతికి రావడానికి మరో 20 రోజులు సమయం పడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముందుగానే రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకట్ రెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,సిఈఓ శ్రీనివాస్,డైరెక్టర్లు శంకరాచారి, మచ్చ శ్రీను,సత్య నారాయణ రెడ్డి, నరసింహారావు,ఫ్రాన్సిస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం

- ✧ ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఉన్న కంపచెట్ల తొలగింపు
- ✧ డి ఈ వెంకటకృష్ణయ్య

**హుజూర్ నగర్ అక్టోబర్ 28 (జనంసాక్షి):** పట్టణంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె బాట కార్యక్రమంలో భాగంగా ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఉన్న కంపచెట్లను తొలగించడం జరిగిందని హుజూర్ నగర్ డి ఈ వెంకట కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఏఈ రాంప్రసాద్, సిబ్బందితో కలిసి హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డులలో పర్యటించి ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఉన్న కంపచెట్లను తొలగింప చేశారు. అదేవిధంగా లైనులకి తగులుతున్న చెట్టుకొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేయాలని సిబ్బందిని ఆదేశించారు.



# ఘనంగా సన్మానం

**చౌటుప్పల్ అక్టోబర్ 28 (జనంసాక్షి )** పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ లోఇటీవల నిర్వహించిన యాదవుల సదర్ సమ్మేళనంని,మండల యాదవ సంఘ నాయకుల సహకారంతో విజయవంతం చేసిన ఉత్సవ నిర్వాహకుడు పాక పద్మ చిరంజీవి యాదవ్ దంపతులను యాదవ సంఘం నేతలు ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజాతీయ యాదవ సంఘం ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్,యాదవ సంఘ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ సంఘ సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, నల్ల గణేష్ యాదవ్, మల్లన్న గుడి అధ్యక్షుడు ఆవుల యేసు యాదవ్,యాదవ సంఘ మండల ఉపాధ్యక్షుడు ఎర్రసాని సతీష్ యాదవ్,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్, కడారి ఐలయ్య యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్,ఎర్రసాని విజయ్ యాదవ్,ఎర్రగోని మల్లేష్ యాదవ్, వంటల రవి యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎర్ర సాని శేఖర్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలి

## ఖరీదు చేసిన ధాన్యం బిల్లులను వెంటనే విడుదల చేయాలి : సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**మాడ్గులపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళను వేగ వంతం చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యంవిక్రయించిన రైతులకు వెంటనే బిల్లులుచెల్లిం చాలని సిపిఐ(ఎం) జిల్లా కార్య దర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారంమండల కేంద్రంలో పిఎసిఎస్ వేమనపల్లి ఆధ్వర్యంలోఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతుల తో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ కు సంబందించి 336 ధాన్యం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలిని జిల్లా యంత్రాంగం నిర్ణయించి కేవలం 186 కేంద్రాలను మాత్రమే ప్రారంభించడం జరిగిందన్నారు. దీని కారణంగా రైతులు తీసుక వచ్చిన ధాన్యం తొందరగా కొనుగోలు చేయడానికి ఆలస్యం అవుతున్నటువంటి పరిస్థితి తో పాటు కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనేరైతాంగానికి డబ్బులు ఇవ్వలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వెంటనే ధాన్యం కొనుగోల్ల నుప్రారంభించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే బిల్లులుచెల్లించాలన్నారు .జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి మొలకలెత్తిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. వర్షాల కారణంగా తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర చెల్లించాలన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులనుదృష్టి లో పెట్టుకొని ఆరబెట్టలేక డ్రైయర్ ద్వారా ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి , సిపిఐఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం, దండంపల్లి సత్తయ్య , మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, గడువుజు వెంకటాచారి, సిఐటియు నాయకులు భీమ గాని గణేష్ రైతులు మాధవరెడ్డి యాదయ్య జానయ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలు నిర్మించినటువంటి చరిత్ర కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్

**హుజూర్ నగర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** స్వాతంత్రం పూర్వం నుండి నేటి వరకు పార్లమెంటులో, బయట అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించినటువంటి చరిత్ర కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సమావేశం మడిపల్లి మనోజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కంబాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పోరాట చరిత్రను గడపగడపకు తీసుకెళ్లాలని వారు పార్టీ శ్రేణులు కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో మొట్టమొదటి రాజకీయ పార్టీని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం పురాతన ఫ్యూడల్ సామాజిక వ్యవస్థను రూపుమాపి, దాని స్థానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, నూతన సోషలిస్టు సామాజిక వ్యవస్థను నెలకొల్పటం భారతకమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని అన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ 100 వసంతాల ఉత్సవాల ముగింపు బహిరంగ సభ ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగుతుందని ఆ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, ధూళిపాల ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మూడం ధనరాజు రెడ్డి, రైతు సంఘం నాయకులు వాసుదేవరావు, మఠంపల్లి మండల కార్యదర్శి పున్నయ్య, పడిగపాటి సైదిరెడ్డి, చింతకాయల కనకయ్య, కామల్ల ఆనంద్, రాణప్పంగు



శ్యామ్ సన్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్న ఎన్ఆర్ఐ ఆస్ట్రేలియా ధారావత్ మోహన్ లాల్

**కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధిని చూసి పార్టీలో చేరిన ఎన్ఆర్ఐ దారావత్ మోహన్ లాల్**





**కామేపల్లి,అక్టోబర్ 28 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిసర ప్రాంతమైన అబ్బాస్ పురం గ్రామానికి ఏజెన్సీ గిరిజన యువకుడు ధరావత్ లాలూ నాయక్ తనయుడు మోహన్ లాల్ ఎన్ఆర్ఐ ఆస్ట్రేలియా వారి స్వగృహం అబ్బాస్ పురం నుండి ఇద్దరు మాజీ ఉపసర్పంచ్లు వారి మిత్రులు కార్యకర్తలు అభిమానులు కలిసి ఇల్లందు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరి భారతీయ జనతా పార్టీ చేరి కండువా కప్పించుకొని తీర్థం పుచ్చుకున్నారు అనంతరం సమావేశం ఏర్పాటు చేసిన,స్థానిక పెన్షనర్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఈ రోజు భారత దేశ గౌరవం,భారత దేశ అభివృద్ధి వైపు దేశ ప్రజలు విదేశాల్లో ఉన్న భారతీయులు అంతా నరేంద్ర మోడీ వైపు మొగ్గ చూపుతూ వారి పట్ల అభిమానం చూపుతున్నారని, ఈ రోజు దేశ యువతలో 85% యువత బీజేపీ వైపు మల్లుతున్నారని, ఇలాంటి చేరికలు జిల్లా లో కూడా మరిన్ని ఉన్నాయని,జిల్లాలో కూడా చేరికలతో బలపడి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ధారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ తాను విదేశంలో ఉన్నా అక్కడ మన దేశం గౌరవం పెరగడం చూసి, ఆనందపడ్డానని, అదే విధంగా దేశ అభివృద్ధి కూడా చూసి, తను పుట్టిన ఊరు, నియోజకవర్గంలో, జిల్లాలో కూడా అభివృద్ధి జరగాలని ఆశించి అది బీజేపీ పార్టీ,నరేంద్రమోదీ నాయకత్వమే సరైనదని నిర్ణయించుకుని బీజేపీ పార్టీలో చేరినట్లు రాబోయే రోజుల్లో జిల్లాలో బీజేపీ పటిష్టానికి,అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర గిరిజన మోర్చా అధికారప్రతినిధి భూక్యా శ్రీనివాస్ మండల అధ్యక్షులు రామారావు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ జిల్లా నాయకుడు వేముల వెంకట్ నారాయణ అధ్యక్షతన జరుగగా,పట్టణ అధ్యక్షులు సుచిత్ర పాసి,సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య,మిరియాల వెంకటేశ్వర్లు, జిల్లా అధికారప్రతినిధి దోమల మహేశ్వర్, జిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, జిల్లనాయకులు పసుమర్తి సతీష్,జిల్లా యువమోర్చ నాయకులు సేనాపతి మురళీ కృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్ ఖండేల్ వాల్, టేకులపల్లి, బయ్యారం, కామేపల్లి మండలాల అధ్యక్షులు తేజావత్ శంభు, నాయిని శ్రీనివాస్,జర్పుల రామారావు, బాలాజీ తదితరులు నాయక్, అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోవిజ్ఞాన్ రాష్ట్రస్థాయి పరీక్షలో తృతీయ బహుమతి గెలుచుకున్న వెన్నెల

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతులు మీదుగా బహుమతి






**టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):** గోవిజ్ఞాన్ రాష్ట్రస్థాయిలో జరిగిన పరీక్షల్లో, రాష్ట్రంలో 3వ బహుమతి గెలుచుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు నియోజకవర్గం ప్రాంతవాసి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ బాలికల కళాశాల ఇల్లందులో ఇంటర్ రెండవ సంవత్సరము చదువుచున్న కుమారి తంగురి వెన్నెలకు శుభాకాంక్షల వెల్లువ. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా గోవిజ్ఞాన పరీక్షల సహాయ కోఆర్డినేటర్ గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్,ఏకల్ అభియాన్ ఉత్తర్ తెలంగాణ సంభాగ్ సమితి వైస్ ప్రెసిడెంట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి నివాసి గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ ఛైర్మన్ బోడ పునియా నాయక్ లతోపాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పూనియా నాయక్ మాట్లాడుతూ మన ప్రాంత వాసి కుమారి వెన్నెల రాష్ట్ర వేదిక మీద కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, గో సేవ విభాగ నాయకుల నుండి బహుమతి అందుకోవటం చాలా సంతోషించ దగ్గ విషయం అని, తనకు అపారమైన మేధో శక్తి ఉందని, గోవిజ్ఞానం పట్ల తనకున్న విజ్ఞానాన్ని అందరికి పంచుతూనే, తను కోరుకునే రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ సేవ చేయాలని ఆకాంక్షించారు. దైనందిన జీవితంలో గోవుల ప్రాముఖ్యత ఎంతో ఉందని, గో రక్షణ ఏ కులానికో లేక మతానికో సంబంధించింది కాదని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సనాతన ధర్మంలో జన్మనిచ్చిన మాత, భూమాత, గోమాత ఈ ముగ్గురికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, గో పాలు, పెరుగు, నెయ్యి లతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన ము%శీ%థ తుఫాన్ ప్రభావానికి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ బృందం పడిపోయిన పంట పొలాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయానికి ముంథ తుఫాన్ రావడంతో పండిన వరి పంట పూర్తిగా నేల పాలు అయిందని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 20000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. వరి పంటకు పెట్టుబడి మొత్తం పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని తడిసిన మొలకెత్తిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ పంట పొలాలను పరిశీలించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిపిఎం పట్టణ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, గుర్రం ఏసు, పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో కోలాహలంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**కల్లూరు అక్టోబర్ 28(జనంసాక్షి)** కల్లూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కోలాహలంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి స్వగ్రామం కల్లూరు మండల పరిధిలోని నారాయణపురంలో మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకిరెడ్డి కనకదుర్గ కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీ రజా ప్రభాకర్ చౌదరి పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంత్రి స్వగృహంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం పాల్గొని భారీ కేక్ ను కట్ చేసి అభిమానుల సమక్షంలో తనయుడు పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాల్లో మంత్రి పొంగులేటి అనుచరులు అభిమానుల ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు పట్టణంలో అయ్యప్ప స్వాములకు కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి కనకదుర్గ దంపతులు, భాగం ప్రభాకర్, కీసర మోహన్ రెడ్డి,నోటికృష్ణారెడ్డి,బొల్లంరామారావు,ధారావత్ రవికుమార్, కాటేపల్లి కిరణ్, బానోత్ చందు, ఏసు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

**కోదాడ,( జనం సాక్షి):** కోదాడ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గత వారం రోజులుగా భారీ ఈదురుగాలులు, అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడలో ఆయన వ్యవసాయ అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చి మాట్లాడారు. వరి పంట కోతకు రాకముందే సుమారు 5 వేల ఎకరాల్లో నేలకు ఒరిగిందని దీనితో ధాన్యం తాలుగా మారి ఎకరాకు పది బస్తాలు దిగుబడి రావడం కూడా కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతులను సర్వే చేయించి ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ధర్నాలు, ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ హాల్ శంకుస్థాపన

నేరేడుచర్ల (జనంసాక్షి) : మండలంలోని పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్ నిర్మాణం కోసం మాజీ సర్పంచ్ మచ్చ పాపులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా సమాజ చైతన్యం కోసం పాటుపడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్క యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేష్, ఆరే పెద్ద సైదులు,ఆరే శ్రీకాంత్,మచ్చ కిరణ్,మచ్చ పెద్ద శ్రీను,వట్టేపు సుందరయ్య,రమేష్, నాగరాజు, శ్రీ మోహన్,రాంబాబు, ఉపేందర్, జీవన్,శ్రీను,రమణ, మరియమ్మ, పద్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న కోపరేటివ్ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి..

**చింతకాని, అక్టోబర్ 28 (జనంసాక్షి)**
ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాని మండల నాయకులు సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రధానంగా భూభారతి ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటూ ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం శ్రమిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి సహకార సంఘం తరపున మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరం వద్ద ,చింతకాని సహకార సంఘ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి , మండల కేబుల్ ఆపరేటర్ సంఘం అధ్యక్షులు,కన్నెబోయిన సీతారామయ్య , మండల నాయకులు మందనపుశ్రీనువాస్, గోగుల శ్రీను,శీలం చైతన్య, కొల్లి ఉపేందర్ ,చల్లా వెంకటేష్,గోగుల




వెంకట్,లక్ష్మీనారాయణ తదితరులు రోగుల సహాయర్థం రక్తదానం చేశారు. జన్మదిన వేడుకలు రక్తదానం కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాళ్లగూడెం పంచాయతీ సెక్రటరీకి బీజర్ బాక్స్ వితరణ

**కామేపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి):**
కామేపల్లి మండలం పరిధిలోని తాళ్లగూడెం గ్రామ పంచాయతీలో ఇటీవల మరణించిన కీర్తిశేషులు పుచ్చకాయల నారమ్మ జ్ఞాపకార్థంగా శ్రవ కి ఉపయోగించే కరెంట్ ఐస్ బాక్స్(శవ పెట్టే)ను వారి కుటుంబ సభ్యులు మంగళవారం వితరణ గా తాళ్ల గూడెం గ్రామా పంచాయతీ ప్రజలకు ఉపయోగపడేందుకు పంచాయతి సెక్రటరీ విజయ్ కి అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి నల్లమోతు లక్ష్మయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు పుచ్చకాయల అప్పారావు నల్లమోతు వెంకట నరసయ్య పుచ్చకాయల ప్రభాకర్ పుచ్చకాయల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు శిక్ష విధించిన జడ్జి భవాని

**దమ్మపేట అక్టోబర్ 28 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం పోలీసులకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఆరుగురు వ్యక్తులకు దమ్మపేట జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భవాని రెండు రోజులు జైలు శిక్ష విధించి,ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా విధించారు.ఈ సందర్భంగా దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దమ్మపేట మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోన పడతాయని, కనుక మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హారిక నాయుడు

**ఖమ్మం , అక్టోబర్ 28 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిజన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు పలు గ్రామాల్లో మండలాల్లో హాజరై కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డిశుభకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అమె పొంగులేటి శ్రీనివాసరెడ్డి రు ప్రజల మనిషి అని ఇందిరమ్మ ఇండ్లు భూ భారతి చట్టాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉదయించే సూర్యుడిల పేద ప్రజల హృదయాల్లో వెలుగులు నింపారు అనికాంగ్రెస్ పార్టీ అభివృద్ధికితన వంతు కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి పొంగులేటి అని ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆమె అన్నారు.





# హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం

**మణుగూరు, అక్టోబర్ 28 (జనంసాక్షి):**
మానసిక ప్రశాంతత కోసం ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు సుమతి రామచందర్ పేర్కొన్నారు. మంగళవారం మణుగూరు ఇల్లందు క్లబ్ లో ఏర్పాటుచేసిన ధ్యాన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సహకారంతో హార్ట్ ఫుల్ నెస్, శ్రీ రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉచిత ధ్యాన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 27 నుంచి 29 వరకు నిర్వహించే ధ్యాన కార్యక్రమంలో సింగరేణి అధికారులు వారి కుటుంబ సభ్యుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించడం కోసం ప్రారంభించబడింది. మూడు రోజులపాటు జరిగే ఈ ఉచిత ధ్యాన శిక్షణలో హార్టుల్నెస్ యోగ శిక్షకులు బి బాలకృష్ణ చేత ధ్యానం, మౌలిక సూత్రాలు, మనస్సు స్థితిని సమతుల్యంగా ఉంచుకునే పద్ధతులు, ఒత్తిడి నివారణా పద్ధతులు, రోజువారీ జీవితంలో ధ్యానం ద్వారా కలిగే మానసిక శాంతి గురించి లోతైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. శరీరంలోని శక్తి కేంద్రములు (చక్రాలు), శ్వాస నియంత్రణ, ధ్యాన భంగిమలు, మనో నియంత్రణ పద్ధతుల గురించి ప్రత్యక్ష ప్రదర్శనతో వివరిస్తారని అన్నారు. ధ్యానంలో పాల్గొనడం వల్ల వ్యక్తిగత వికాసం, ఆత్మబలం, ఆత్మవిశ్వాసం, సేవా భావం సామాజిక సాంత్వన పెంపొందించు కోవచ్చు అన్నారు.ధ్యానం అనేది మనసును ప్రశాంతంగా ఉంచే శాస్త్రం మాత్రమే కాకుండా, అంతర్గత శక్తులను మేల్కొలిపే ఒక ఆత్మీయ సాధన. ప్రతి మనిషి తన దినచర్యలో కొన్ని నిమిషాలు ధ్యానానికి కేటాయిస్తే, జీవితం సులభంగా, సంతోషంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాస్ చారి, ఇల్లందు క్లబ్ కమిటీ సభ్యులు కవిత శ్రీనివాస్ చారి, హార్ట్ఫుల్నెస్ యోగ శిక్షకులు బి. బాలకృష్ణ, యం. శ్రీలక్ష్మి , ఐ. ధనలక్ష్మి , శ్రీ శ్రీనివాస్ రెడ్డి , హార్ట్ఫుల్నెస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, గడ్డం మధురెడ్డి,వీరభద్రం, నర్సింగ్ లక్ష్మయ్య, రాస మల్ల నరసయ్య, గంగారపు కోటేశ్వరావు,మూడ్ సంజయ్, మాలోతు రాందాస్, బానోతు భద్రు, బోడ సరిత,కుమార్,పూల్ సింగ్, నవీన్, బానోత్ రవి,సుభాష్ చంద్ర బోస్, భూక్య సర్దార్, ఉండేటి చెన్నయ్య,అబ్బయ్య,తులసిరాం, శ్రీనివాస్,ఖానా, సేవ్యా,సుధీప్ తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**❑పత్తి,మొక్కజొన్న,వరికి మద్దతు ధరను ప్రకటించాలి ❑అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్**




టేకులపల్లి, అక్టోబర్ 28(జనంసాక్షి):
రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టేకులపల్లి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ కి అందజేశారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గుగుతోతు రాంచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూక్య హర్జ్య మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకే కోనుగోలు చేసి నిలువ దోపిడీ కి పాల్పడుతున్నారని, మార్కెటు సంక్షోభాలను సృష్టిస్తున్నారన్నారు. వ్యవసాయ పెట్టుబడిని, రైతుల రెక్కల కష్టాన్ని లెక్క కట్టి మొక్కజొన్నలకు రూ. 2928 పత్తి కి రూ. 10075, వరి కి 2389 లు మద్దతు ధర ను ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉంది. కాని మన పాలకులు కార్పొరేట్ కంపెనీలషరతులకు లోబడి తక్కువ మద్దతు ధర నిర్ణయించడం ద్వారా పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు అన్నారు. మండలంలో ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ కు సంబంధం లేకుండా ఏర్పాటు చేస్తున్నా పత్తి చిల్లర కౌంటర్లను వెంటనే ఎత్తివేయాలని, అనుమతి లేకుండా చిల్లర కౌంటర్లు ఏర్పాటు చేసిన వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ వ్యాపారుల దోపిడీని అరికట్టాలని, వీరి నుండి రైతులకు జరుగుతున్న నష్టాన్ని లెక్క కట్టి ప్రభుత్వమే చెల్లించాలని, అదే విధంగా అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు భూక్య నర్సింగ్, వెంకట్రాం, రాంచందర్, రాం కొట్టి,కిర్య, మంగీలాల్, భీక్య, స్వామి, సామ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా

## సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సీపీఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు విస్తరణ చేయాలని కొద్దికాలం ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. కొన్ని రహదారులు విస్తరణ పేరుతో సగం, సగం చేసి వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విలీనమైన గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు చాలా డివిజన్లు లో పెండింగ్లో ఉన్నాయి అని తెలిపారు. మరోవైపు కుక్కల, కోతుల బెడద తీవ్రంగా వుంది అని గుర్తు చేశారు. నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం త్రీ టౌన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# శీతాయిగూడెంలో మౌలిక సదుపాయాలు కల్పించండి

**చంద్రుగొండ అక్టోబర్ 28 (జనంసాక్షి):** చంద్రుగొండ మండలం సీతాయగూడెం ని దత్తత తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు అశ్వారావుపేట ఎమ్మెల్యే తెలియజేశారు. మంగళవారం చంద్రగొండ మండలం పర్యటనలో భాగంగా సీతయ్య గూడెం వచ్చిన సందర్భంగా ఆయనను కలుసుకొని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో కరెంట్ లైన్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, మాలయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తా

## ఎంపీడీఓ పోటు సంకీర్త్



**పినపాక, అక్టోబర్ 28 (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా ఆటంకం లేకుండా తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తా ఎంపీడీఓ పోటు సంకీర్త్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని ప్రజా శ్రేయస్సు తన లక్ష్యం అన్నారు. ప్రతి గ్రామానికి సమాన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా చూస్తా అని అన్నారు.

# పత్తి కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## ఏ డి ఏ ఎస్.విజయ్ చంద్ర



**మధిర, అక్టోబర్ 28 (జనంసాక్షి):** పత్తి కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయ్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలను రైతులందరూ కూడా వినియోగించుకోవాలని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న సమయంలో ఖచ్చితమైన 8 నుండి 12 తేమ శాతం ఉన్నపత్తిని మాత్రమే రైతు సోదరులు సీసీఐ కేంద్రానికి తీసుకొని రాగలరని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం అధిక వర్షాలు కురిసే పరిస్థితులు నెలకొన్నందున రైతు సోదరులందరూ కూడా పత్తిని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలు పాటించి అధిక మద్దతు ధర పొందాలని రైతు సోదరులకు తెలియజేశారు. కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వస్తున్న రైతు సోదరులు ముందుగానే కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ అనేది కచ్చితంగా చేసుకోవాలని అదేవిధంగా మధిర డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా పంట నమోదు చేయబడిన రైతుల వివరాలను గ్రామపంచాయతీ ఆఫీసుల్లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. వాటిల్లో ఏమైనా ఫోన్ నెంబర్ తేడాలు రైతులు గమనించిన ఎడల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ని కలిసి సరి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.సాయి దీక్షిత్ గారు పాల్గొన్నారు..

# ఎంపిడిఓ వంశీదర్‌ను సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు

**మాద్గులపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి):** మాద్గులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా బాధ్యత లు స్వీకరించిన జి. వంశీదర్ ను మంగ ళవారం మండలపంచాయతీఅధికారి,పంచాయతీ రాజ్ ఏఈ మధు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బందిమర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా మండలపంచాయతీ అధికారి సంగీత, మండలపంచాయతీకార్యదర్శుల సంఘం నాయకులు, పంచాయతీ రాజ్ ఏఈ మధు, ఎంపీడీఓ జి. వంశీదర్ ను శాలువా కప్పిసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు షేక్ ఖాసిం, నాగేందర్ రెడ్డి, సతీశ్, కార్తిక్, నరేశ్, నరేశ్ రెడ్డి,బషీర్,శ్రవణ్,అశోక్, రాము, సైదులు, జానయ్య, సురేశ్, ఇస్రాత్, కావ్య, నాగమణి,తదితరులుపాల్గొన్నారు.



# అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న వారిని పట్టుకున్న సబ్ ఇన్స్పెక్టర్



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 28 (జనంసాక్షి)** అన్నపురెడ్డిపల్లి : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ విజయాసింహ్ రెడ్డి తనదైన మార్క్ వేసుకుంటున్నారు. మండలంలో కొంత మంది అక్రమంగా తక్కువ ధరలకు ఆవులు,దూడలను కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరువూరు సంతకు తరలిస్తున్నారు ఆమె సమాచారంతో మంగళవారం మార్రిగూడెం గ్రామంలో కాపు కాసి ఒక టాటా ఏస్ నీ పట్టుకున్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి మాట్లాడుతూ టాటా ఏస్ లో ముడు అవులు ముడు దూడలు తరలిస్తున్నారు అని వాటిని పట్టుకొని పాల్వంచ గోశాలకు తరలించాము అని అన్నారు.పశువులును అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి టాటా ఏస్ నీ స్టేషన్ కి తరలించాము అని అన్నారు.మండలంలో ఎవరైనా అక్రమంగా పశు వులును తరలించిన సాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

## ◆ సీతంపేట శివాలయం లో ప్రత్యేక పూజలు ◆ 60 కేజీల భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**పినపాక, అక్టోబర్ 28(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. క్రాస్ రోడ్డు నుంచి సీతంపేట శివాలయానికి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా 60 కేజీల భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రధాత పొంగులేటి శ్రీను అన్న నాయకత్వం లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని, ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి హరీష్, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొర్సా కృష్ణంరాజు, వాగబోయిన చందర్ రావు, వంకా నర్సింహారావు, నాయకులు కొమరం రాములు, సుంకర వెంకటరమణ, కస్తూరి లింగయ్య, మద్దెల సమ్మయ్య, బోడ రమేష్, సాగర్ రెడ్డి, ఆరె నవీన్, కోడెం రామ్ మోహన్, మధు, మల్లయ్య, హేమంత్, సాగి సురేష్, కొప్పుల వీరాస్వామి, సతీష్ చారీ, తాల్లూరి కాంతయ్య, వీరబాబు, కే బుచ్చి బాబు, మునిగల శేఖర్, గుట్టయ్య, తాటి సుజాత, విజయ, జంపయ్య, కళ్యాణం నాగేశ్వరరావు, గంజాయి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.